రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557



జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com







ఆదివారం | 24-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 680 పేజీలు: 2 వెల: రూ.2





# మహానాడు.. విజయవంతం చేయండి

* ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
* పార్టీ కార్యాలయంలో మహానాడు సన్నాహక సమావేశం

**కందుకూరు, మే 23 (జాతీయ వార్త):** వర్చువల్‌గా ఈనెల 27, 28 తేదీలలో జరగబోయే మహానాడులో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అన్న అభిమానులు, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమం విజయవంతం చేయడానికి కందుకూరులోని టిడిపి కార్యాలయంలో సన్నాహక సమావేశం శనివారం నిర్వహించగా... నియోజకవర్గం లోని మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు మరియు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, పార్టీ సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... పొదుపు చర్యల్లో భాగంగా, ఈ ఏడాది మహానాడును వర్చువల్ గా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు, నియోజకవర్గంలోని 11 క్లస్టర్ల పరిధిలో, ప్రత్యేకంగా స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, భారీగా హాజరై, నియోజకవర్గంలో పార్టీ బలం, ఐకమత్యం చూపించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనేలా పార్టీ నేతలు చొరవ తీసుకోవాలన్నారు.మహానాడు



విజయవంతం కోరుతూ, కందుకూరు పట్టణం, కందుకూరు రూరల్, వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లోని ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ఇంటూరి విడివిడిగా మాట్లాడారు. రెండు రోజులపాటు జరిగే సమావేశం, ఏర్పాట్లపై నేతలకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, రాచగర్ల సుబ్బారావు, మాదాల లక్ష్మీనరసింహం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు చిలకపాటి మధు, వడ్డేళ్ళ రవిచంద్ర, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చిత్తారు మల్లికార్జున, పోలుబోయిన శ్రీను, బొద్దులూరి కొండలరావు, గొంది నర్సింగరావు, రాష్ట్ర కమిటీ నేతలు బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, నాదెళ్ల వెంకటరమణయ్య, కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్లమెంట్ కమిటీ నేతలు చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, నియోజకవర్గ కమిటీ నేతలు అల్లం వెంకటేశ్వర్లు, పూరిమిట్ల మాల్యాద్రి, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ మున్నా, మోదడుగు వెంకటేశ్వర్లు, పొడపాటి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, రాయపాటి శ్రీనివాసరావు, పట్టణ కమిటీ నేతలు సవిడిబోయిన వెంకటకృష్ణ, అహ్మద్ భాషా, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, గ్రామ మరియు వార్డు కమిటీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





ప్రకాశం

## వృద్ధులే వారి టార్గెట్

* ఒంటరిగా ఉన్న సమయంలో మోసం చేసి నగదు వసూలు
* గుట్టు రట్టు చేసిన పోలీసులు
* ముఠా సభ్యుల అరెస్ట్



**కందుకూరు, మే 23 (జాతీయ వార్త):** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పామూరు బస్టాండ్ వద్ద ఒంటరిగా ప్రయాణించే వృద్ధులను టార్గెట్ చేసుకొని వారికి మాయ మాటలు చెప్పి వాళ్లు వెళ్లవలసిన ఊరికే నేరస్తులు కూడా వెళుతున్నామని నమ్మించి వృద్ధులను కారులో ఎక్కించుకొని వారిని కత్తితో బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద ఉన్న బంగారం, డబ్బులు లాక్కొని వారిని ఏకాంత ప్రదేశంలో దింపేసి వెళ్లిపోయే ముఠాను కందుకూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు సవర్ల బంగారు ఉంగరాలను రికవరీ చేయడంతో పాటు నేరానికి ఉపయోగించిన కారును మరియు కత్తిని సీజ్ చేశారు. ఈ వివరాలను కందుకూరు పట్టణ ఎస్సై పులి శివ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు తమ కారులో వదిలిపెడతామని మాయ మాటలు చెపితే వారిని నమ్మవద్దన్నారు. అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## రజతోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### నేడు ధూబగుంటకు గోరేటి వెంకన్న రాక



**కందుకూరు, మే 23 (జాతీయ వార్త):** కందుకూరు పురపాలక సంఘం పరిధిలోని దూబగుంట లో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహిస్తున్న రజతోత్స వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వహణ కమిటీ పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహించే రజతోత్సవ వేడుకలకుముఖ్య అతిథిగా ప్రజా వాగ్గేయకారుడు, మహాకవి, తెలంగాణ శాసన మండలి సభ్యులు డా॥ గోరటి వెంకన్న విచ్చేయుచున్నారు. బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగే ఈ సభ లో ప్రముఖ సాహిత్య విమర్శకులు ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, వి.సి.కె. ఏపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జె.విద్యాసాగర్,బహుజన కళామండలి అధ్యక్షులు ఉదయభాస్కర్, ఎస్.డబ్ల్యు. ఎస్.ఎం.హాస్టల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌడపేరు కోటిలింగం, కళ్ళగుంట మోహన రావు, బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశంజిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చలంచర్ల బ్రహ్మయ్య, రిటైర్డ్ లెక్చరర్ కొప్పోలు కామేశ్వరి, నత్తా చిన్న నారయ్య, దాసరి బాలకృష్ణ, కట్టా సుచరిత ,నత్తా అంకయ్య, తుమ్మా హరిబాబు పాల్గొని ప్రసంగిస్తారు. అంబేడ్కర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఎం.ఇ.వో బండి గోవిందయ్య తెలియజేశారు.

## శ్రీనివాసులు కుటుంబానికి పరామర్శ



**లింగసముద్రం, మే23 (జాతీయ వార్త):** మండలంలోని తిమ్మా రెడ్డి పాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తెలుగు దేశం పార్టీ యువ నాయకులు అంద్రా శ్రీనివాసులు గురువారం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న లింగసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వేముల గోపాలరావు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శ్రీనువాసులు కుటుంబ సభ్యులకు గోపాలరావు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తిమ్మారెడ్డి పాలెం యస్ సి కాలనీ మంచి నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు.గోపాలరావు వెంట తిమ్మారెడ్డి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేశంరెడ్డి మాల్యాద్రి, యూనిట్ ఇంచార్జ్ నీలం బ్రహ్మారెడ్డి,పోలిమేర చిన్ననాగిరెడ్డి, పోలిమేర పెద్దిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వరికూటి ప్రసాద్ చిరుమామిళ్ల బ్రహ్మయ్య, అంద్ర ప్రసాదు, అంద్ర సుధాకర్, అంద్ర రవి, డొక్కా సైమన్, జడ అబ్రహం, జడ బ్రహ్మయ్య, గుంటుపల్లి యెహోషువా, గుంటుపల్లి డేవిడ్, బుంగా జాన్సన్ తదితరులు ఉన్నారు.

# ప్రజలు సహకరిస్తేనే..
# పరిశుభ్రత సాధ్యం

* ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలి
* ఇళ్ల పరిసరాలను క్లీన్‌గా ఉంచుకోండి
* ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
* ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ హిమవంశీ
* చీపురుపట్టి రోడ్లు ఊడ్చిన నేతలు, అధికారులు

**కందుకూరు, మే 23 (జాతీయ వార్త):** స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, కందుకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో... ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని పట్టణంలోని మాచవరం రోడ్డులో శనివారం ఉదయం నిర్వహించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ కె.అనూష, అధికారులు, కూటమి పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ సహా అందరూ చీపుర్లు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ... కేవలం అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పనిచేయటం వల్ల స్వచ్ఛత – శుభ్రత సాధ్యం కాదన్నారు. పట్టణ ప్రజలు కూడా పూర్తిగా సహకరిస్తేనే, మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దగలమని అన్నారు. అప్పుడే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పథకం యొక్క ఆశయం నెరవేరుతుందన్నారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు, తమ చుట్టూ ఉన్న పరిసరాలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుకోవాల్సిన బాధ్యత పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఇళ్ళు, దుకాణాలు, ఇంకా అనేక చోట్లనుంచి వచ్చే చెత్తను, పారిశుద్ధ్య సిబ్బంది సూచించిన విధంగా వేరుచేసి ఇవ్వాలన్నారు. కొన్ని దేశాలలో రోడ్లు, కాలువల్లో ఎలాంటి వ్యర్థాలు కనిపించవని, అక్కడి ప్రజలు బాధ్యతగా ఆలోచించడం వల్లే ఆయా ప్రదేశాలు చూడముచ్చటగా ఉంటున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. మన దగ్గర కూడా ప్రజలు అలా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.పట్టణాలు, గ్రామాల్లో స్వచ్ఛ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరును ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, క్లస్టర్ ఇన్చార్జి వడ్డేళ్ల రవిచంద్ర, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాస రావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, గుర్రం మల్లికార్జున, అత్తోట మధు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బాషా, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.






# అధికరేట్లు వసూలు చేస్తే చర్యలు

* మాలకొండపై పాటదారులకు ఎమ్మెల్యే ఇంటూరి హెచ్చరిక
* మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**వలేటివారిపాలెం, మే 23 (జాతీయ వార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం, మాలకొండపై వెలసిన మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తుల క్యూలైన్లు, అన్నప్రసాదం తయారీ, వేసవిలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను నాగేశ్వరరావు పరిశీలించారు. అన్నప్రసాదం నాణ్యతపై భక్తులతో మాట్లాడారు. నగదు, వస్తు రూపంలో అందిస్తున్న విరాళాలను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. భక్తితో అందిస్తున్న కూరగాయలు, బియ్యం, ఇతర వస్తువులు వృథా కాకుండా వినియోగించాలని అధికారులకు సూచించారు. లగేజీ పాయింట్, చెప్పుల స్టాండ్ వద్ద డబుల్ రేట్లు వసూలు చేస్తున్నట్లు భక్తులు ఫిర్యాదు చేయగా, పాటదారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొండపై పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నేతలు కాకుమాని హర్ష, కామినేని అశోక్ తదితరులు ఉన్నారు.



**మాలకొండ స్వామి ఆదాయం రూ.16.85 లక్షలు**

అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసియున్న మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు భక్తుల నుండి వివిధ రూపాలలో స్వామివారికి 16,85,891 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు





### గర్భగుడిలో పూజలపై ఆరా

మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ఇటీవల భక్తుల నుండి ఫిర్యాదులతో పాటు, స్వామి వారి జయంతోత్సవం రోజున గర్భగుడిలో ఆగమ శాస్త్ర నిబంధనలు అమలు కావడం లేదని అక్కడ పూజారులపై రిటైర్డ్ ఈవో సుబ్బారావు మండిపడ్డ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గర్భగుడి నియమ నిబంధనల గురించి ఆరా తీశారు. ఈ విషయంపై తనకు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఆగమ శాస్త్ర ప్రకారం హిందూ దేవాలయాల గర్భగుడిలో ఆగమ శాస్త్రం ప్రకారం నియమించబడిన అర్చకులు లేదా పూజారులు మాత్రమే పూజలు నిర్వహిస్తారు. అలాగే ఆ పూజారులు లేదా అర్చకులు వరాహ, ప్రవర, ప్రవేశ మూడు పరీక్షలను ఉత్తీర్ణత అయి ఉండాలి. ఆలయ సంప్రదాయాలను బట్టి వీరు అర్హత కలిగిన వైదిక బ్రాహ్మణ కుటుంబాలకు చెందినవారుగా ఉంటారు. వీరే ప్రతిరోజూ దేవునికి అభిషేకాలు, నైవేద్యాలు, అర్చనలు చేస్తారు. గర్భాలయంలో పూజలు చేసే అర్చకులు కఠిన నియమాలు, నిష్ఠ, ప్రత్యేకమైన దీక్షా వస్త్రాలను ధరిస్తారు. దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలలో అర్చకులు ఆగమ శాస్త్ర మార్గదర్శకాలు, పరిమితులు వంటివి హిందూ మత ధార్మిక సంస్థల చట్టాల పరిధిలోకి వస్తాయి.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546